


## ఆ రాత్రి

*నిశ్శబ్దం నిర్దయగా రాజ్యంచేస్తున్న ఆ సమయంలో.. ఉండి, ఉండీ, తన కాంతి కిరణరేఖలను ప్రక్కనే ఉన్న బంగాళాఖాతంలోకి ప్రసరింపజేస్తున్న లైట్ హౌస్ కొండ చరియల వంపుల క్రింద........*

"డాల్ఫిన్ నోస్" కొండ దిగువ భాగంలో కనుచూపు మేరవరకూ ఆక్రమించిన ఆ చీకటిలో యింకా ఏసౌకర్యానికీ నోచుకోని "జై ఆంధ్రా కాలనీ" చిక్కు - చిక్కుమంటూ నిద్ర పోతున్నదల్లా ఎవరో ఛెళ్ళున చరచినట్లుగా మేల్కొంది. గుడిశెల్లో వెలుగుతున్న గుడ్డి దీపాలలో యిగిరిపోయిన చమురు బదులుగా వాళ్ళ గుండె గదుల్లో రగిలించుకున్న ఆత్రంతో గబగబా యివతలకొచ్చేరు. కేక వినిపించిన హాస్పిటల్ ముందు గేట్లపై వెలుగుచున్న లైట్లు కనిపించేయి.

ఆ హాస్పిటల్ బయటగేటును ఆనుకునే ఉన్న సిమెంటు బెంచీపై కూర్చుని, ఏవేవో ఆలోచనల్తో అలమటిస్తున్న అతను ఆ కేకతో తృళ్ళిపడి గభాల్న లేచిపోయేడు. అతని మనస్సేదో కీడును శంకించడంతో, ఒక్క ఉరుకున పరుగులుతీస్తూ లోపలకు దూసుకుపోయేడు.

❊ ❊ ❊

ఆమె నిద్రపోవడం లేదు. ఆకళ్ళకు నిద్ర రావడంలేదు. ఆకళ్ళవెనుక రగిలే బాధకళ్ళను నిద్ర పోనీయలేదు.

ఆమె తన రెండు చేతుల్నీ, ఎత్తుగావున్న పొట్టపైవేసి అదుముకుంటోంది. అలా చేస్తున్నప్పుడల్లా కదిలే బాధకు మూలుగుతోంది. గుండెల్లోంచి తన్నుకొస్తున్న బాధకు ఆవేశపడుతోందామె. ఆబల్లమీద వెల్లకిలా పడుకొన్న ఆమె క్రింద ఉండాల్సిన పల్చటి గుడ్డముక్కలు ఆమె శరీరానికి మెత్తదనం కలిగించలేక సిగ్గుతో తలో పక్కకూ చెదిరిపోయేయి.

తలను అటూ, ఇటూ త్రిప్పుతూ కళ్ళను తెరచిమూస్తూ ఆమె ఎందుకోసమో? ఎవరికోసమో చూస్తోంది.

ఎన్నిసార్లుచూసినా, మూలిగినా జవాబురాని ఆ గదిలో, చిక్కగా క్రమ్మిన నిశ్శబ్దాన్నిచూసి భయపడుతోందామె.

ఆమె పడుకున్న ఆగదికి కుడిప్రక్కగానే నైట్ డ్యూటీ చేసే డాక్టరమ్మ గదిలో లైటు వెలుగుతోంది. ఎవరో ఏవేవో గుసగుసలు ఆడుకుంటున్న చప్పుడు వినిపిస్తోంది.....

అంతటా చిక్కటి నిశ్శబ్దం రాజ్యం చేస్తోందప్పుడు.

❊ ❊ ❊

ఆహాస్పిటల్ బయటున్న ఇనుప గేటు త్రోసుకొని లోపలికి వచ్చేడతను. ఆగేటు "కిర్రు"మంటూ చప్పుడు చేసింది. నిశ్శబ్దం నిమిషంపాటు చెదిరింది.

అతనిముఖం దీనంగా ఉంది. అతని గుండె వేగంగా కొట్టుకుంటోంది. అతని ఆలోచనలన్నీ ఆ హాస్పిటల్‌లో కాన్పుకోసం జాయన్‌చేసిన భార్యమీదనే ఉన్నాయి.

అటు అడుగులు వేసేడతను. నైట్ డ్యూటీ డాక్టరమ్మ గదిలో వెలుగుతున్న లైటు అతన్లో ఆరాటాన్ని తగ్గించింది. ఆగది ముందుకొచ్చేడతను. ఆగదిలో డాక్టరమ్మ లేదు.

హాస్పిటల్ స్టాఫ్ సిస్టర్ మరియమ్మ వార్డు బోయ్ వెంకటేసు ఉన్నారు. వాళ్లిద్దరూ చాల దగ్గరగా కూచుని, మరీ దగ్గర విషయాలు ముచ్చటించుకుంటున్నారు. అలాముచ్చటించుకోవడంలో చేతులకి కాళ్ళకి పనులు చెపుతూ, ఒకర్నొకళ్ళు ఉత్తేజపరుచుకుంటూ, చిన్నగా నవ్వుకుంటున్నారు.

గదికున్న తలుపుల్ని త్రోసి లోపలకు తల దూర్చేడతను. ఉలిక్కిపడ్డారు వాళ్ళు. డాక్టరేమోనన్న భయంతో కుర్చీలుదిగి, లేచి నించుండిపోయేరు. లోపలకొచ్చిన అతను కనిపించేడు వాళ్ళకు.

"ఏం?" ....చిరాగ్గా, కోపంగా, విసురుగా ధ్వనించింది మరియమ్మ స్వరం. ఆస్వరంలో కరకుదనం వినిపించినా, ముఖంలో కోపం కనిపించినా, అతను పెద్దగా పట్టించుకోలేదు.

ఆరాత్రి వేళలో.... పెరిగి పెద్దవాళ్ళయి సృష్టిని వినూత్నం చేయగల పసికందులు ప్రక్కగదుల్లోనే తల్లి ఒడిలో ఆదమరచి నిద్రపోతున్నారనీ, కరుణకూ, ఆదరణకూ, ఆలవాలమైన హాస్పిటల్‌లో....

బాధకూ, ప్రేమకూ అనిర్వచనీయమైన అనుబంధాన్ని కలిగించే ఆ దేవాలయంలో, మనుషుల శారీరక రుగ్మతల్ని నయం చేసేందుకోసం నిర్మించబడిన ఆ వైద్యగృహంలో దేవతలాంటి డాక్టరమ్మ గదిలో విశృంఖల కాముకత్వమా?" అని వాళ్ళను నిలదీయనూ లేదు.

డాక్టరమ్మా గారింగా రాలేదా?" చిన్నగా అడిగేడతను.

"రాలేదింకా! వస్తుంది గంటకో, గడియకో అప్పుడు రండి" అంది మరియమ్మ.

ప్రభుత్వరంగ సంస్థ అయిన ఓ పెద్ద పరిశ్రమకు సంబంధించిన కాలనీలో హాస్పిటల్ అది అని....

అందులో తమ నైతిక ప్రవర్తన చాలా విలువైనదనీ ఆమెకుగానీ, అతనికిగాని ఏ, ఒక్కరికీ తెలిసినట్లు లేదు.

అలవాటు

"ఏం బాబూ నీకుఇంజక్షన్ చేయించుకోవడం భయం లేధా....అదేం?" అనడిగాడు డాక్టర్.

"మేం ఉండేది మూసీనది ప్రక్కన అక్కడి దోమకాట్లుకి అలవాటుపడ్డాను" చెప్పాడు బాబు.

—పి. వినయకుమార్,
(విజయనగరం)

"ఆవిడకెలా ఉందండీ?" ఉండబట్టలేక అడిగేడతను.

"ఎలా ఉంటుందండీ?" కనడానికొచ్చిన మనిషి కనకుండా ఆగుతుందా?" ఇవాళోరేపో తప్పకుండా ఆపనిని చేస్తుందిగాని మీరెళ్ళచ్చు" అన్నాడు వార్డుబోయ్ వెంకటేసు.

పానకంలో పుడకలాగ వచ్చి తమ మధుర క్షణాల్ని భంగం చేసేడన్న కసి అతన్లో కనిపిస్తోంది.

అతను నిట్టూర్చాడోసారి. అతని మానస సరోవరంలో రగులుతున్న బాడ్‌బగ్నీ ఏక్షణం లోనయినా బయటకు బికేయడానికి సిద్ధంగా ఉంది. అతికష్టంమీద అణచుకున్నాడు. ఆ తరువాత నెమ్మదిగా అడుగులువేస్తూ, గేటు ముందున్న అరుగుమీదకు కదిలివెళ్ళి అక్కడ కూర్చున్నాడు నిశ్శబ్దంగా

అతనికళ్ళు చీకట్లోకి చూస్తున్నాయి ఏవేవో ఆలోచనల్ని ప్రోగేసుకుంటూ.... ........ ...."

"ఏవండీ?"

మృదు మధురంగా వినిపించిందా పిలుపు.

"ఊ!!...... ...."

ఏవేవో ఆలోచనలో వున్న అతను పరధ్యానంగా "ఊ" కొట్టేడు.

"ఏవిటాలోచిస్తున్నారు? మనగురించేనా?" దగ్గరగావచ్చి అతని భుజంపైన చెయ్యేసిందామె.

"ఏంలేదు భానూ!! "సుళ్ళు తిరిగే కన్నీళ్ళను అదుపులో నుంచుకొని అన్నాడు.

"లేదు....ఏదో దాస్తున్నారు మీరు. మీలో మీరే బాధ పడుతున్నారు!!"

ఆమెగొంతు జీరవోయింది.

అతను సమాధానం ఇవ్వలేదు.

అతను మూర్తి. మూర్తీభవించిన వ్యక్తిత్వం ఉన్న మనిషతను. ఆతనిలో, ఆక్షణంలో కోటి బాధలు ఒక్కుమ్మడిగా చుట్టుముట్టి హింసిస్తున్నాయి. గుండెలు ఆక్రోశంతో విలపిస్తున్నాయి.

"పెద్దవాళ్ళను ఎదిరించి, ప్రేమించి పెళ్ళి చేసుకున్నందుకు, యిన్ని కష్టాలు కలిగేయని ఆలోచిస్తున్నారు కదూ? ? ముష్టి పరుపుల పైన దొర్లే జీవితాన్ని, పూరిగుడిశెలో రాపాడిస్తున్నందుకు బాధపడుతున్నారు కదూ?!!"

దుఃఖాన్ని దిగమింగుతూ అంది భాను.

మూర్తి కళ్ళనీరు యింక . ఉండలేమంటూ బయట కుబికింది.

"భానూ !! .... ప్లీజ్! అలా మాట్లాడి ఈ గుండెల్ని మరింత బద్దలు చేయవద్దు. ఇదంతా కాదునేనాలోచిస్తున్నది...."

"మరి? .... దేని గురించి ?!" భాను అంది.

"కులాన్నీ, మతాన్నీ, ఎంచక మనుషులందర్లో ఒకే రక్తమనీ. ఒకే ప్రాణమనీ ఎంచి ముందుకు పోదామని కలలుగన్న జీవితం, ఎలా చికాకులు పడుతున్నదీ ఆలోచిస్తున్నాను భానూ! ........

స్వచ్ఛమైన ప్రేమకి, కులాలు మతాలు అడ్డుగోడలు కారాదని భావించిన మనం మన



చుట్టూరా ఉన్న కుటిల సంస్కారుల్ని. కులం కంపుతో కునారిల్లుతున్న ఈ మనుషుల్ని. ముందు ముందు ఎలా తట్టుకుని జీవించాలో అర్ధం కావడం లేదు భానూ!?: .... ....

బాధగా నుదురు పాముకున్నాడు మూర్తి.

భాను మెల్లగా నవ్వింది. భర్త భుజాల పైన రెండు చేతుల్నీ వేస్తూ అంది. మనల్ని ఎందరెన్ని రకాలుగా చిన్నచూపు చూసినా, లేచిపోయి వచ్చేశామని నిందితుల్ని చేసినా మనకేం భయం లేదండీ!! .... అసలు వాళ్ళ మాటలతో మనకు పనేలేదు. నాకు మీరూ· మీకు నేనూనూ ...." గోముగా పలికింది భాను.

"అవును భానూ! మన కష్టం మనం తింటున్నాం, మన బతుకు మనం బతుకుతున్నాం మూర్తి గొంతులో జీరధ్వనించింది.

భాను మరింత దగ్గరగా వచ్చింది భర్తకు.

మన చుట్టూ ఉన్న వీళ్ళను చూసి మన బాధలు మరిచి పోదామండీ!!

వీళ్ళంతా కూలి బతుకులు బతికే వాళ్ళు కాని వీళ్ళలో దరంత్య ఉంది. ప్రేముంది. ఆదరణా. ఆప్యాయతా అనే వాటికి నిజమైన భాష్యం చెప్పగల సంస్కారం ఉంది. కులం. మతం గోలలేని వాళ్ళు వీరంతా. చదువుకున్న వాళ్ళందరికంటే చదువూ.సంధ్యా లేని ఈ జనాల మధ్య. ఈ పూరికొంపలో ఎంతో హాయిగా ఉంది నాకు! అనునయంగా పలికిందామె.

ఆమెకేసి ఓసారి క్రీగంట చూసేడు మూర్తి

నెలలు నిండి నిండుగా, పరిపూర్ణంగా ఉందామె.

నా అన్న వాళ్ళందర్ని. కాదని తనను నమ్ముకుని, తన వెంటే వచ్చేసింది. అల్లారు ముద్దుగా పెరిగిన ఆమెలో బాధల చిహ్నాలే లేవు, పూరికొంపలోనే పూర్తి సంతృప్తిని సంతరించుకుంటూ జీవిస్తున్న వ్యక్తి ....

డాన్స్

"మీరు దాదాపు వంద డాన్స్ ప్రోగ్రాం లిచ్చారా....నేను చూడలేదే" అంది రాధ దీపతో.

"ఎలా చూస్తారు....నా ప్రోగ్రాంలన్నీ విదేశాల్లో ఇచ్చా" చెప్పింది దీప.

—పి. వినయకుమార్
(విజయనగరం)

రిక్షాలులాగి, కాయగూరలు అమ్ముకుని, కూలిపన్లు చేసుకునీ బతికే ఆ గుడిశె వాసులందరి ఆదరణకీ, ఆప్యాయతకీ నోచుకున్న స్త్రీ ఆమె. నెలలు నిండిన ఆ సమయంలో కన్నీటిని ప్రవించకుండా కళ్ళల్లో కాంతి పూలను పూయిస్తున్న జీవన భాగస్వామిఆమె.

పేదరికానికి కులం ఎక్కడుంది? ఎందుకుంటుంది?

శ్రమలో. సౌఖ్యాన్ని సంపాదించుకుంటున్న ఆ మనుషులకు తప్ప. బాధల గాధలు మరింకెవళ్ళకి తెలుస్తాయి?

మూర్తి దృష్టి భార్య శరీరం మీదపడింది.

"భానూ:! .... నెలలు నిండిన నిన్ను కాన్పుకోసం ఈ రోజె మన కంపెనీ హాస్పటల్‌లో జాయన్ చేస్తాను. సరేనా?!" ప్రేమగా అన్నాడు మూర్తి.

అతని గొంతులోని ఆ ప్రేమకూ, ఆప్యాయతకూ చలించిపోతూ తలవూపింది భాను·

మూర్తి అక్కడి నుంచి లేచేసి కర్తవ్యోన్ముఖు దౌతూ ....

❋ ❋ ❋

మూర్తి ఆలోచన్లు చెదిరి పోయేయి.

నైట్ డ్యూటికి రావలసిన డాక్టరమ్మ యింకా రాలేదు.

ఆమె వస్తే .... ఓసారి కల్సుకుని యింటికి వెళ్ళొచ్చునని అతని ఆలోచన.

ఆ సమయంలో .... విధి నిర్వహణలో ఉండాల్సిన డాక్టరు హాస్పిటల్‌లోని రోగుల్ని ప్రసవంకోసం చేరిన స్త్రీలను హాస్పటల్ స్టాఫ్ దారికి వొదిలేసి! తనింట్లో వెచ్చగా నిద్రపోతోంది.

ఉండ బట్టలేక పోయేడు మూర్తి.

అతని కాళ్ళు డాక్టరమ్మ ఇంటికి దారి తీసేయా చీకట్లో ....

బయట గేటు.

గేటుకు వరండాకు మధ్యగల ఖాళీ జాగా అంతా క్రిష్ణతామర పూలమొక్కలతోనూ, చిన్న చిన్న పూలమొక్కలతోనూ నిండి ఉంది

ఆ ప్రాంతం అంతా చీకటిగానూ ఉంది.

గేటుకున్న బోల్టుతీసి తలుపుతీసి లోపలకు అడుగులు వేశేదో లేదో. ఒక్కసారిగా పక్కనే భయంకరంగా వినిపించిన అరుపుకు నిశ్చేష్టుడై పోయేడు.

నోరు తెరచి భయంకరంగా మొరుగుతోంది పెద్దకుక్క.

ఆ చీకట్లో దాని కళ్ళు మెరుస్తున్నాయి.

రాత్రిళ్ళు గొలుసు విప్పి బయట లాన్‌లో వదిలేస్తారు.

ఆ కుక్కను చూసి అదిరిపడ్డాడు మూర్తి.

అడుగు ముందుకు వేస్తేచాలు. ప్రాణాల్ని తీసేస్తా నన్నట్లుగా సిద్ధంగా ఉంది కుక్క.

నోట మాట రాలేదు మూర్తికి.

కుక్క ఇంకా భయంకరంగా మొరుగుతునే ఉంది.

వరండాలో లైటు వెగిలింది ఒక్కసారిగా ఆ వెల్తురుతో పాటుగా బయిటకువచ్చింది డాక్టరమ్మ. కళ్ళు చీకిలించుకుంటూ.

లాన్‌లో .... చీకట్లో ... అతను.......

"డాక్టరమ్మగారూ" ఆమెను మీరెలాగైనా కాపాడాలి. నొప్పులు వస్తున్నట్లుగా ఉంది. బాధతో మూలుగుతోంది. ప్లీజ్!!, మీరోసారి హాస్పిటల్‌కు రావాలి!!"

ప్రార్ధించాడు మూర్తి.

కుక్క ఇంకా మొరుగుతూనే ఉంది.

ఆమొరుగుడులో అతని ప్రార్ధన వినిపించుకున్నదో. లేక వినబడనట్లు నటిస్తోందో తెలీదు. క్షణకాలం మాట్లాడలేదామె


ఆనక అంది.

మీ ఆవిడ కొచ్చిన ప్రమాదం ఏమీలేదండీ! రేపు సాయింకాలంలోగా ప్రసవిస్తుంది. నేను పొద్దుటే వచ్చి చూస్తాను. సరేనా మీరెళ్ళండి.

"మీకు నైట్‌డ్యూటీ కదా!! ఉదయాన్నే .... " నసిగేడు మూర్తి.

డాక్టరమ్మకు కోపం వచ్చేసింది పాప!

అదంతా మీ కనవసరం .... ఏ డ్యూటీ అయినా ఎమర్జన్సీవాస్తే అటెండవ గలను.



మీరిక వెళ్ళండి " అంటూ లోపలకు పోబో తూ ఆగి మళ్ళీ అందావిడ

"ఈసారి మళ్ళీ రావడానికి ప్రయత్నించకండి!! ప్రయత్నిస్తే ఈసారి ఆ కుక్కను వెనక్కి పిలిచేందుకు ఎవరూ రారు! గుర్తుంచు కోండి!!"

లోపలకుపోయి తలుపేసుకుంది.

వెనక్కి తిరిగేడు మూర్తి.

తిరిగి మెల్లగా అడుగులో అడుగు వేసు కుంటూ హాస్పిటల్ గేటుదగ్గరకు చేరి అక్కడున్న అరుగుపై కూర్చున్నాడు రెండు కాళ్ళ మధ్య ముఖాన్ని దాచుకున్నాడు బాధగా....

* * * *

ఉలిక్కిపడి కళ్ళు తెరిచేడు మూర్తి

గేటు ముందుకొచ్చి బిగ్గరగా మ్రోగుతున్న ఆంబులెన్స్ హారన్ శబ్దం మూర్తి చెవుల్ని తూట్లుపెట్టింది.

ఆ శబ్దానికి హాస్పిటల్‌లోని స్టాఫ్ గబగబా పరిగెత్తుకొచ్చేరు.

గేటు పూర్తిగా తెరవబడింది.

ఆంబులెన్సు లోనుంచి బయటకు దింపిన ఓస్త్రీని పట్టుకుని మరో ఇద్దరు లోపలకు తీసుకెళ్ళేరు. ఆస్త్రీ బిగ్గరగా అరుస్తోంది. బాధతో మెలిదిరిగి పోతోంది

మరో నిముషంలోనే ఆదరా బాదరా పరిగెత్తుకొచ్చింది ,డాక్టరమ్మ....ఆమె ముఖాన్న నిద్రపోయిన గుర్తులు అలానే వున్నాయి. కంగారుగా పడుతూ, లేస్తూ వచ్చిందామె వస్తూనే లోపలకు పరిగెత్తింది.

ఓసారి వాచీ చూసుకున్నాడు మూర్తి.

రాత్రి ఒంటిగంట దాటింది....ఆంబులెన్స్ డ్రయివరు క్రిందికిదిగి బయటకు వచ్చేడు బీడీనితీసి వెలిగించుకుంటూ.

"ఎమర్జన్సీకేసా?" మూర్తి ఆడ్రైవర్ని ప్రశ్నించాడు.

"ఎమర్జన్సీలేదూ....పాడులేదూ!!....ఆవిడ ఓ పెద్దాఫీసరుగారి చిన్న కూతురు కడుపులో చిన్ననొప్పి వచ్చినట్లుంది పెద్దకేకలు పెడుతు హడావుడి చేసేసింది. అదీకథ!....ప్చ్!!ప్చ్!! ఏవిటోనండీ! రోజులు ఇలా ఏడుస్తున్నాయి.

పెద్దఆఫీసర్ల పిల్లలకు చిన్న జలుబు చేసిన చాలు పెద్దపెద్ద వాళ్ళంతా గుండెలు బాదుకుని హడావుడిపడి పోతారు. చిన్న డాక్టర్ల దగ్గర నుంచి, పెద్దడాక్టర్లవరకూ అంతా ఎటెండయి పోతారు. మరి మనలాటివాళ్ళ పిల్లలకో పెళ్ళాలకో సీరియస్ చేసినాసరే, అస్సలు పట్టించుకోరు. లక్ష్యపెట్టరు. పెళ్ళ వాళ్ళకాళ్ళా వేళ్ళా పడినా బెదరించుకుంటారు....ఎంతో మందిని చూస్తున్నాను."

బీడీకొసను తుపుక్కున్న కొరికి ఊసేడు డ్రైవరు.

కరువువల్ల లాభం

"బొంబాయిలో బ్రాందీషాప్ పెట్టి నేను నెలకి కేవలం వెయ్యి రూపాయలు లాభం సంపాదిస్తే.... హైదరాబాద్‌లో నువ్వు ఇదే వ్యాపారంలో లక్ష రూపాయలెలా సంపాదిస్తున్నావ్?" ఆశ్చర్యంగా అడిగాడు రాము.

"ఇక్కడ నీళ్ళ కరువు ఎక్కువ. అందరూ మంచినీళ్లు త్రాగటం మాని బ్రాందీ తాగుతున్నారు" చెప్పాడు రంగ

—పి. వినయకుమార్
(విజయనగరం)

మూర్తి గుండెల్లో మండుతున్న కోపాగ్ని జ్వాలల్ని మరింత ఎగదోసినాయా మాటలు.

డాక్టరమ్మ ఇవతలకొచ్చింది. మూర్తి లేచి నించున్నాడు

ఆతని చూపుల్లోని ప్రశ్నను అర్థం చేసుకుందావిడ. "మీభార్యను చూసేనండీ!! ఫర్వాలేదు బాగానేఉంది. రేపు ప్రసవించవచ్చును. హాయిగా నిద్రపోతోంది లోపల గాబరాఅంతా మీదే. మరేం ఫర్వాలేదు." అంటూ పొడి పొడిగా నాలుగు మాటలుచెప్పి వాచీనోసారి చూసుకుంది.

ఆమెతోపాటు గేటువరకూ వచ్చినించున్నారు మరియమ్మ, వెంకటేసున్నూ....

"జాగ్రత్తగా చూస్తుండండి!! ఏమాత్రం సందేహంగా ఉన్నా! నన్ను లేపడం మర్చిపోవద్దు, చాల ఇంపార్టెంట్ కేసు."

అంటూ చకచకా అడుగులు వేసిందిఆమె వెనకనే ఆ ఇంపార్టెంట్ కేసు తాలూకు ఆఫీసరొకాయన కదిలి వెళ్ళేడు.

ఆచీకట్లో....అతని చేతిలోవున్న మూడు వందరూపాయల నోట్లు! డాక్టరమ్మ చేతుల్లోకి మారిపోవడం లీలగా గోచరించి పిడికిళ్లు బిగించాడు మూర్తి.

* * * *

అలా ఎంతసేపు ఆగేటు బయటనున్న అరుగుమీద కూర్చున్నాడో తెలీదుకాని, ఒక్కసారిగా లోపల్నుంచి, దిక్కులు పిక్కటిల్లేలా, డాల్ఫిన్స్‌నోస్ అదిరిపడేలా వినిపించిన ఆ కేకకు త్రుళ్ళిపడి, లోపలకు పరిగెత్తేడు మూర్తి.

ఆకేక అచ్చంగా తన భార్య భానుగొంతులానే వుంది. ఆసమయంలో నెలలునిండి ప్రసవించడానికి సిద్ధంగాఉన్న మనిషికూడ ఆహాస్పిటల్‌లో భాను ఒక్కర్తే....

వార్డంతా మేలుకుండా అరుపుకు.

లైట్లు వెలిగేయి. మంచాలపై నిద్రిస్తున్న వాళ్ళంతా లేచిఅటుకదిలేరు ఆకేక ఆగది లోంచే వినిపించింది. ఆ గదిలో ప్రసవించడానికి సిద్ధంగావున్న స్త్రీఉంది ఆవిడకేమయ్యిందోనన్న ఆదుర్దాతో అంతా అక్కడికే పరిగెత్తేరు

లోపల డాక్టరమ్మగారు గదిలో సరసాలూ సరాగాలూ కార్యక్రమంలో మునిగి తేల్తూ వున్న ఆడా–మగా కూడా, హడావుడిగా అటే కదిలేరు.

అక్కడకు చేరిన అందరి కళ్ళు ఆశ్చర్యపోయేయి.

ఆగదిలో ఆపోడవాటి బల్లమీద ఆమెలేదు

ఆస్థానంలో ఇందాకటి ఎమర్జన్సీ కేసుంది బల్లమీద అడ్డంగా తిరిగి వ్రేలాడుతోందామె

బాధతో, మెలికలు తిరిగిపోయి, అరచిన అరుపుతోపాటు, యిక నిముషమైన ఉండలేమని ఎగిరిపోయేయి ఆమె పంచప్రాణాలు.

విగతజీవిగా అలా ఆబల్లమీద అడ్డంగాపడి వుందామె.

ఆకాశమంత ఆందోళనతో శరీరంనిండా వ్యాపించిన భయంతో అనుమానంతో, పొంగులువారే దుఃఖంతో అందరితో పాటుగా ఆగదిలోకి అడుగులువేసిన "మూర్తి" ఆ దృశ్యంతో అవాక్కయిపోయేడు

మనిషి నుంచి మనిషిని సృష్టించిన ఆ భగవంతుడు, మనిషిపై, మనిషిచూపే నిర్దాయినీ, మానవత్వం మంటగలిపి రాక్షసత్వాన్ని ఆహ్వానించే మనసునీ ఎందుకు నిర్లక్ష్యం చేస్తుంటాడో ఎవ్వరికీ అర్థంకాదు మరి!!!—

చనిపోయిన ఆస్త్రీకోసం, కాన్పుకు సిద్ధంగాఉన్న మూర్తి భార్యను ఆ గదిలోనుంచి మార్చి ప్రక్కనేవున్న వరండాలో నేలమీద డాక్టరమ్మ వచ్చి, ఆ ముఖ్యమైన కేసును చూసి మూర్తి భార్యను అసలు చూడకుండానే వెళ్లిపోయిందనీ....

ఆవిధవచ్చి, వెళ్ళేక మళ్ళీ యథా ప్రకారంగానే వార్డుబోయ్ వెంకటేసూ, సిస్టరు మరియమ్మ, డాక్టరుగారి గదిలో గాఢంగా ప్రేమించుకుంటూ ఉండిపోయి, ఏ అరుపునూ, ఏ మూలుగునూ, వినిపించుకోలేదనీ....

ఆస్త్రీ బాధతో అరచిన అరుపుకు భయపడిన మూర్తి భార్య అలా నేలమీదనే ఓ బిడ్డను ప్రసవించిందనీ........వ్రాస్తే మహాపాపం అవుతుంది!

అందుకే....

ష్!! నిశ్శబ్దం

ఇష్! నిశ్శబ్దం....